# విద్య

విద్యార్థులకు చేదోడు వాదోడు

1. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేనిని ప్రామాణిక భాషగా గుర్తించింది? - **తమిళం**
2. తెలుగు ఏ భాషకు చెందినది? -**ద్రావిడ భాషకి**
3. ద్రావిడ భాషలు మొత్తం ఎన్ని? - **23**
4. తమిళం గుర్తింపు పొందిన తరువాత ప్రాచీన భాషకి ఎలాంటి నియమం కల్పించారు?
   - **1500 సంవత్సరాల ప్రాచీన చరిత్ర ఉండాలని**
5. ఇటీవల ప్రాచీన భాష హోదాను పొందిన భాష ఏది? - **తెలుగు**
6. తెలుగు భాష ప్రాచీనతను ఎంతకాలం గుర్తించారు?
   - **కనీసం రెండువేల సంవత్సరాలు ప్రాచీనమని**
7. తెలుగు ప్రాచీన భాష అనడానికి ఆధారాలు ఏవి?
   - **శాసనాలు, భరతుని నాట్యశాస్త్రం, ఇతిహాసాలు, హాలుని గాథా సప్తశతి మొదలగునవి.**
8. శాతవాహనరాజు 'పులోమావి' అనే పదం ఏ భాషకు చెందింది? - **తెలుగు**
9. ఎర్రగుడిపాడు శాసనం ఎప్పటిది? - **క్రీ.శ.575**
10. ఎర్రగుడిపాడు శాసనం ప్రత్యేకత ఏమిటి? - **తొలి గద్య శాసనం**
11. ఎర్రగుడిపాడు శాసనం వేయించింది ఎవరు? - **ఎరికల్ ముత్తురాజు**
12. తెలుగు భాషకు అక్షరాలు ఎన్ని? - **56**
13. తెలుగుకి గల పర్యాయపదాలు ఏవి?
    - **ఆంధ్రము, తెలుగు, తెనుగు (సమానార్థక శబ్దాలు)**
14. ఆంధ్రము, తెలుగు, తెనుగులలో సంస్కృత పదమేది? - **ఆంధ్ర**
15. తెలుగును తమిళులు ఏమన్నారు?- **వడుగ**
16. తెలుగును జెంతూభాషగా వ్యవహరించినవారెవరు? - **పోర్చుగీసు వారు**
17. ఆంధ్రము, తెలుగు, తెనుగులలో ప్రాచీనమైనదేది? - **ఆంధ్ర**
18. ఆంధ్రశబ్దం మొదట ఎక్కడ కనిపిస్తుంది?- **ఐతరేయ బ్రాహ్మణంలో**
19. ఐతరేయ బ్రాహ్మణంలో ఆంధ్రశబ్దం ఏ వృత్తాంతంలో వుంది?- **విశ్వామిత్రుని కథ లేదా శునశ్శేపుని వృత్తాంతం**
20. ఆర్యభాషలేవి? - **ఉత్తర భారతదేశంలో వ్యవహారంలో ఉన్నవి, సంస్కృత ప్రాకృత్యాలు**
21. ద్రావిడ భాషలేవి? - **దక్షిణ భారతదేశంలో వ్యవహరించేవి. పాకిస్థాన్‌లోని బ్రాహు యీ భాష**
22. ప్రాచీన భాష అంటే ఏమిటి?
    - **వెయ్యి సంవత్సరాల ప్రాచీన భాష చరిత్ర, ప్రామాణిక సాహిత్యం గల భాష.**
23. ప్రాచీన భాషలుగా ప్రసిద్ధికి ఎక్కినవి ఏవి? - **గ్రీకు, లాటిన్, సంస్కృతం**
24. శాసనాలలో, ప్రాకృత రచనలలో ఆంధ్ర పదం ఎలా వినిపిస్తుంది? - **అన్ధ్ర, ఆంధ్ర, అంధక, ఆంధక**
25. ఆంధ్రశబ్ధం ఏ రచనలో కనిపిస్తుంది?
    - **వ్యాసభారతం, వాల్మీకి రామాయణం, భరతుని నాట్యశాస్త్రం**
26. వాయుపురాణంలో శాతవాహనుల్ని ఏమన్నారు? - **ఆంధ్రభృత్యులు**
27. అశోకుడు వేయించిన ఏ శాసనంలో ఆంధ్ర కనిపిస్తుంది?
    -**క్రీ.పూ. 3 నాటి 13వ ధర్మశిలాశాసనంలో**
28. అంధాపథంగా పేర్కొనబడిన శాసనమేది?
    -**పల్లవరాజు శివస్కంధవర్మ వేయించిన మైదవోలు తామ్రశాసనం**
29. ఆంధ్రుల ప్రస్తావన చేసిన గ్రీకు రాయబారి?
    -**మౌర్యుల కాలంనాటి మొగస్తనీస్ (ఇండికా గ్రంథంలో)**
30. ఆంధ్ర శబ్దం భాషాపరంగా కనిపించే తొలి శాసనమేది?
    -**నన్నయ రాసిన నందంపూడి శాసనం**
31. తెలుగు శబ్దం దేనినుంచి పుట్టిందంటారు?- **త్రిలింగ**
32. త్రిలింగాలేవి? - **శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం**
33. తెనుగు శబ్దం ఎలా పుట్టింది? - **తెలుగు నుంచి లేదా తెన్ నుంచి**
34. ఆంధ్ర భాషావికాసం రచించింది ఎవరు? - **గంటి జోగి సోమయాజి**
35. తెలుగు భాషా చరిత్ర సంపాదకుడెవరు? - **భద్రిరాజు కృష్ణమూర్తి**
36. భద్రిరాజు కృష్ణమూర్తి లభించిన గౌరవం?
    -**కేంద్ర సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వం**
37. భద్రిరాజు కృష్ణమూర్తి పరిశోధన గ్రంథమేది? - **తెలుగు వెర్బల్ బేసిస్**
38. తెలుగు వాక్యం రచించింది ఎవరు? - **చేకూరి రామారావు**
39. తెలుగు ద్రావిడ భాష అనీ, తెలుగుకి సంస్కృతం మాతృక కాదనీ ప్రకటించిన పరిశోధకుడు ఎవరు? - **బిషప్ కాడ్‌వెల్**
40. కాడ్‌వెల్ రచించిన పుస్తకం? -**ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణం**
41. భాషాశాస్త్రం ప్రకారం తెలుగుకి మాతృక ఏది? - **మూల ద్రావిడ భాష**
42. నన్నయకు ముందున్న కాలాన్ని ఏమంటారు? - **ప్రాఙ్నన్నయ యుగం**
43. ప్రాఙ్నన్నయ యుగమంటే?

# బంగారం లభి

- **క్రీ.పూ 200 నుంచి క్రీ.శ 10వ శతాబ్దం వరకు**

44. నన్నయ వాడిన మధ్యాక్కర పదం మొదట ఏ శాసనంలో ఉంది?
    - **క్రీ.శ.898 నాటి యుద్ధమల్లుని బెజవాడ శాసనం**
45. తెలుగులో గల మాండలికాలెన్ని? - **4 రాయలసీమ, కోస్తా, తెలంగాణ, ఉత్తరాంధ్ర**
46. మాండలికం అంటే? - **ఒక ప్రాంతంలో మాట్లాడే భాష తీరు**
47. తెలుగు లిపి రీత్యా ఏ భాష? - **అజంత భాష**
48. తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అన్నదెవరు? - **నికోలె కాంటె**
49. సర్వే ద్వారా నాలుగు మాండలికాలుగా గుర్తించిన భాషాశాస్త్రవేత్త ఎవరు? - **భద్రిరాజు కృష్ణమూర్తి**
50. బాల వ్యాకరణం రచించినదెవరు? - **చిన్నయసూరి**
51. ప్రౌఢ వ్యాకరణం రచించినది ఎవరు? - **బహుజనపల్లి సీతారామాచార్యులు**
52. శబ్దరత్నాకరం నిఘంటువును కూర్చినదెవరు? - **బహుజనపల్లి సీతారామాచార్యులు**
53. వ్యవహారిక భాషోద్యమ నాయకుడెవరు? - **గిడుగు రామమూర్తి**
54. వ్యావహారికాంధ్ర భాషా వ్యాకరణం రాసింది ఎవరు? - **వడ్లమూడి గోపాలకృష్ణయ్య**
55. ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజం అనే పుస్తకం రాసినది? - **గిడుగు రామమూర్తి**
56. తెలుగు అధికార భాషా చట్టం వెలువడిన సంవత్సరం? - **1966**
57. అధికార భాషాసంఘం ఏర్పడినది ఎప్పుడు? - **1974**
58. తెలుగు అకాడమీ ఎప్పుడు ప్రారంభమైంది? - **1968**
59. తెలుగు భాషలో నిఘంటువులు రూపొందించి, వేమన పద్యాలను ప్రచురించి సేవ చేసిన పాశ్చాత్యుడెవరు? - **సి.పి.బ్రౌన్**
60. తెలుగులో తొలి కథానిక ఏది? - **దిద్దుబాటు**
61. దిద్దుబాటు కథా రచయిత ఎవరు? - **గురజాడ అప్పారావు**
62. అంతర్జాతీయ బహుమతి పొందిన కథ ఏది?
    - **పాలగుమ్మి పద్మరాజు రాసిన గాలివాన**
63. ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ పొందిన కథా రచయిత్రి? - **అబ్బూరి ఛాయాదేవి (తనమార్గం)**
64. తెలుగులో తొలి నవల ఏది? - **కందుకూరి రంచించిన రాజశేఖర చరిత్రము**
65. కథానిలయం ఎవరు స్థాపించారు? ఎక్కడ ఉంది? - **కాళీపట్నం రామారావు. శ్రీకాకుళంలో**
66. తెలుగులో తొలి హాస్యనవల?- **చిలకమర్తి వారి గణపతి**
67. మాలపల్లి నవల రచించిన వారెవరు? - **ఉన్నవ లక్ష్మీనారాయణ**
68. తెలుగులో తొలి నాటకం ఏది?
    - **కోరాడ రామచంద్రశాస్త్రి రాసిన మంజీర మధుకరీయం**
69. నాట్యశాస్త్రం రచించినదెవరు? - **భరతుడు**

appscgroup.blogspot.com

# పోటీ పరీక్షలకు జనరల్ నాలెడ్జ్

70.పాండవోద్యోగం రచించినదెవరు?- తిరుపతి వెంకటకవులు
71.ఆంధ్రనాటక పితామహుడు ఎవరు?
- ధర్మవరం కృష్ణమాచార్యులు
72.హరికథా పితామహుడు అని ఎవరిని అంటారు?
- ఆదిభట్ల నారాయణదాసు
73.కన్యాశుల్కం రచించినది ఎవరు?- గురజాడ అప్పారావు
74.జ్ఞానపీఠ్ బహుమతి పొందిన విశ్వంభర రచించినది ఎవరు? - సి. నారాయణ రెడ్డి
75.తొలి అచ్చు తెలుగు కావ్యం యయాతి చరిత్ర ఎవరికి అంకితమీయబడింది? - అమీన్‌ఖాన్
76 సింధు ప్రజల లిపి - బొమ్మల లిపి
77.అతి ప్రాచీన వేదం - ఋగ్వేదం
78.ఆర్యుల ముఖ్య దేవత - వరుణుడు

## ంచే శిల?



79.కబీరు హిందీ భాషలో రచించిన వాటినేమంటారు
- దోహాలు
80.హిందూ,ముస్లింల వాస్తుకళా సమ్మేళనానికి ప్రతీకయైన కట్టడం. -కుతుబ్‌మీనార్, ఢిల్లీ
81.మధ్యయుగంలో హిందుస్థానీ సంగీతంలో సుప్రసిద్ధుడు
- తాన్‌సేన్
82.దాక్షారామ భీమేశ్వరాలయాన్ని నిర్మింపజేసింది?
- చాళుక్య భీముడు
83.జైన వాస్తుకు అద్దంపట్టే మందిరం?
- దిల్వారా దేవాలయం
84.దిల్వారా దేవాలయం గలచోటు?
- రాజస్థాన్‌లోని మౌంట్‌అబూ
85.ఆంధ్రదేశంను పాలించిన మొట్టమొదటి గొప్పరాజవంశం
- శాతవాహనులు
86.శాతవాహన రాజ్యస్థాపకుడు? - (శ్రీముఖుడు,సీముఖుడు)
87.శాతవాహనుల రాజధానులు?
- ప్రతిష్ఠానపురం, అమరావతి
88.శాతవాహన రాజులలో గొప్పవాడు?
- గౌతమీపుత్ర శాతకర్ణి
89.భారతదేశ చరిత్రలో స్వర్ణయుగం? - గుప్తుల కాలం
90.చంద్రగుప్త విక్రమాదిత్యుని ఆస్థానకవులు
- నవరత్నములు
91.హర్షుని ఓడించిన చాళుక్యరాజు - రెండవ పులకేశి
92.వరాహమిహిరుడు రాసిన జ్యోతిష శాస్త్ర గ్రంథం?
- బృహత్సంహిత
93.రెండవ చంద్రగుప్తుని కాలంలో గుప్త సామ్రాజ్యాన్ని సందర్శించిన చైనాయాత్రికుడు? - పాహియాన్
94.తూర్పు చాళుక్య రాజులలో సుప్రసిద్ధుడు?
- రాజరాజ నరేంద్రుడు 1022-1062
95.తూర్పు చాళుక్యుల మొదటి రాజధాని 'వేంగి' రెండవ రాజధాని ? - రాజమహేంద్రవరం
96.తెలుగుజాతిని సమైక్యంచేసి సంస్కృతిని అభివృద్ధిచేసిన మొదటి పాలకులు? - కాకతీయులు
97.రుద్రమదేవి కాలంలో( 1262-1289) కాకతీయ సామ్రాజ్యాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు?
- మార్కోపోలో
98.రెండవ ప్రతాపరుద్రునిగా ప్రసిద్ది చెందిన వాడు?
-రుద్రమదేవి మనుమడైన ప్రతాపరుద్రుడు
99.శ్రీకృష్ణదేవరాయల వంశం. - తుళువ వంశం
100.శ్రీకృష్ణదేవరాయల ప్రధానమంత్రి? - తిమ్మరుసు
101.శ్రీకృష్ణదేవరాయల ఆస్థానకవులు? - అష్టదిగ్గజాలు
102.దేశభాషలందు తెలుగు లెస్స అనిపలికిన రాజు?
- శ్రీకృష్ణదేవరాయలు
103.శ్రీకృష్ణదేవరాయల ఆస్థానాన్ని సందర్శించిన పోర్చుగీసు యాత్రికుడు ? - డామింగో ఫేజ్
104.అక్బరు రాజ్యాన్ని ఏవిధంగా విభజించాడు?- సుభాలు
105.అక్బరు స్థాపించిన మతం? - దీన్-ఇ-ఇలాహి
106.సూర్‌దాస్ రచన? - సూర్‌సాగర్
107.అక్బర్ ఆస్థానంలోని గొప్ప సంగీత విద్వాంసుడు?
- తాన్‌సేన్
108.అబుల్‌ఫజల్ రచనలు? - అక్బరునామా,ఐనీ అక్బరీ
109.శివాజీ గురువు, సంరక్షకుడు? - దాదాజీఖాన్‌దేవ్
110.శివాజీ ఛత్రపతి బిరుదుతో రాయగఢ్ కోటలో పట్టాభిషిక్తుడైన సంవత్సరం ? - 1674
111. శివాజీ మంత్రిమండలి? - అష్ట ప్రధానులు
112.ఇండియాలో మొదట వర్తకస్థావరంను స్థాపించిన వారు ? - పోర్చుగీసు వారు
113.ఇండియాలో ఆఖరుగా వర్తక సంఘాన్ని స్థాపించినవారు?
-ఫ్రెంచి వారు
114.ఇండియాలో బ్రిటీష్ రాజ్య స్థాపకుడు?
- రాబర్ట్ క్లైవ్
115.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ సంఘసంస్కర్త ?
- కందుకూరి వీరేశలింగం
116.మితవాదులు - దాదాబాయ్ నౌరోజీ, గోపాలకృష్ణగోఖలే
117.వీరేశలింగం నడిపిన పత్రిక - వివేకవర్ధిని
118.సిపాయిల తిరుగుబాటులో బ్రిటీష్ వారికి సహాయపడిన స్వదేశ రాజులు?
- హైదరాబాద్ నిజాం,గ్వాలియర్ సింధియాలు
119.సిపాయిల తిరుగుబాటు ఫలితం?
- కంపెనీ పాలన రద్దయి బ్రిటీష్ ప్రభుత్వ రాజప్రతినిధుల పాలనలోకి వచ్చింది
120.భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన
-1885.ఎ.ఒ.హ్యూమ్
121.బంగారం లభించే శిల? -క్వార్ట్జ్
122.అతివాదులు? - బాలగంగాధర్‌తిలక్, లాలాలజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, అరవింద్‌ఘోష్
123.గాంధీజీకి రాజకీయగురువు -గోపాలకృష్ణగోఖలే
124.ఆముక్తమాల్యద రచించినది?- శ్రీకృష్ణదేవరాయలు
125.పెద్దన రచించిన మనుచరిత్ర ఎవరికి అంకితమిచ్చారు?
- రాయలవారికి
126.దక్షిణాంధ్రయుగంలో తెలుగు సాహిత్యాన్ని పోషించిన నాయకరాజు? - రఘునాథ నాయకుడు
127.రంగాజమ్మ ఎవరి ఆస్థాన కవయిత్రి?
- విజయరాఘవనాయకుడు
128.రఘునాథనాయకుని ఆస్థానంలో ఉన్నవారు?
- చేమకూరి వెంకటకవి
129.రాయల దినచర్య తెలిపే రచన - రాయవాచకం
130.వేమన శతకాన్ని మొదట అచ్చువేసినవారు?
- సి.పి.బ్రౌన్
140.గాథాసప్తశతిలో కనిపించిన తెలుగు పదం?
- అత్తా, తప్పా, పొట్ట
132.మా తెలుగుతల్లికి మల్లెపూదండ గేయం రాసినవారు?
- శంకరంబాడి సుందరాచారి
133.దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్నది? - గురజాడ అప్పారావు
134.తెలుగులో తొలికథ? - దిద్దుబాటు
135.తెలుగులో తొలినవల? - రాజశేఖరచరిత్రము
136.పురాణాలలో ఆంధ్రభృత్యులుగా పేర్కొనబడినవారు?
- శాతవాహనులు
137.శాతవాహనుల నాటి శాసనసభ ఏది?- ప్రాకృతం
138.ఆంధ్రులు రసికులని చాటిన రచన?- గాథాసప్తశతి
139.అమరావతి స్తూపంపై కనిపించిన తెలుగు పదం?-నాగబు

## జాబ్స్... జాబ్స్

### ఐఐటి, కాన్పూర్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్ (ఐఐటి) ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**ఖాళీలు :** అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

**విభాగాలు :** ఏరోస్పేస్ ఇంజినీరింగ్, బయోలాజికల్ సైన్సెస్ అండ్ బయో ఇంజినీరింగ్, కెమికల్ సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎర్త్ సైన్సెస్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ మొదలైనవి.

**అర్హతలు:** మంచి అకడమిక్ రికార్డుతోపాటు డాక్టోరల్ డిగ్రీ, రిసెర్చ్ / డెవలప్‌మెంట్ / ఇండస్ట్రీ విభాగాల్లో అనుభవం ఉండాలి.

**దరఖాస్తు :** వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**చివరి తేదీ :** 15 జనవరి, వెబ్‌సైట్: www.iitk.ac.in

appscgroup.blogspot.com